విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

నూతన సంవత్సరంలో సరికొత్త వెలుగులు నింపాలి: ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నూతన సంవత్సరం 2026... ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త వెలుగులు నింపాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. గురువారం ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా జిల్లా వాసులకు ఆయన 2026- ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గతేడాది చేదు జ్ఞాపకాలు తొలగిపోయి ఈ నూతన సంవత్సరం కొత్త విజయాలను అందించాలన్నారు. భగవంతుడి నిండు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, గత విషయాల గురించి చింతించకుండా.. నూతన అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ లుల సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఈ ఏడాది ప్రజలకు మరింత మంచిని చేకూరుస్తుందన్నారు. ప్రజల బంగారు భవిష్యత్తును కాంక్షిస్తూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని వివరించారు. కొత్త ఆకాంక్షలతో ప్రజా జీవితం మరింత ఆకర్షణీయంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని పథకాలతో ప్రజలు చేరువై ప్రజాసంక్షేమం కోసం నూతన ప్రణాళికలు అమలు చేస్తుందన్నారు.ప్రజలు కూడా ప్రభుత్వానికి తమవంతు సహాయసహకారాలు అందించాలన్నారు.

గిరిజన మహిళలకు గ్యాస్ సిలెండర్ల పంపిణి చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: ప్రజావసరాలను గుర్తించేవాళ్లే నాయకులుగా రాణించగలరని అన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని కెవిఆర్ కళ్యాణ మండపంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఆమె 40 మంది గిరిజన మహిళలకు ఆమె గ్యాస్ సిలెండర్లు మరియు స్టవ్ లు అందచేశారు. అర్హులైన గిరిజన మహిళలను గుర్తించి వారికి కట్టెల పొయ్యిల నుంచి విముక్తి ప్రసాదించి ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ సిలెండర్లు ఇప్పించేందుకు కృషి చేసిన స్థానిక నాయకులు అమరేంద్ర ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు. స్థానిక టిడిపి నాయకులు అమరేంద్రని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల కోసం ఏదైనా చేయాలనే తపన వున్న వ్యక్తిగా ఆమె అమరేంద్రని అభివర్ణించారు. బుచ్చిరెడ్డి పాళెం మండలానికి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనా పెట్టేందుకు స్థలం దొరకక అధికారులు అన్వేషిస్తుంటే మంజూరైన సబ్ స్టేషన్ ఎక్కడ రద్దయి పోతుందోనని తన పొలంలో స్థలం యిచ్చి ఔదార్యం చాటుకున్నారని అమరేంద్ర ని అభినందించారు. కట్టెల పొయ్యిల మీద వంట చేసుకునేందుకు అవస్థలు పడుతున్న గిరిజన మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ సిలెండర్ల ఇప్పించడంలో చొరవ చూపిన అమరేంద్రని నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.తాను తరచూ చెప్పినట్టు నాయకులు ప్రజలతో మమేకమై పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మోర్ల సుప్రజ, టిడిపి సీనియర్ నాయకులు కోదూరు కమలాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్,రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, బుచ్చి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు మరియు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర- నెల్లూరు : మండల కేంద్రమైన మనుబోలు బిసి కాలనీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చేతుల మీదుగా విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు మనుబోలు మండల విశాలాంధ్ర ప్రతినిధి సమక్షంలో క్యాలెండర్ను ఆవిష్కరించారు నిత్యం ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్న విశాలాంధ్ర దిన పత్రికను తమ చేతిలో వేదిక ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు

విఎస్‌యు కావలి జోన్ క్రికెట్ సెకండ్ సెమీ ఫైనల్స్

విశాలాంధ్ర-కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్ కావలి నందు వి ఎస్ యు కావలి జోన్ క్రికెట్ సెకండ్ సెమీ ఫైనల్స్ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిలుమూరి శ్రీనివాసరావు టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ పి ప్రసాద్ రెడ్డి సీనియర్ క్రీడాకారుడు లక్ష్మీనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చేవూరు మణికంఠ ,తిరుపాలు వయల శ్రీనివాసులు క్రీడాకారులను ని పరిచయం చేసుకోవడం జరిగినది. ప్రిన్సిపల్ టాస్ వేయగ శ్రీ చైతన్య కాలేజీ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 15 ఓర్లకి 124/5పరుగులు చేశారు అనంతరం బ్యాటింగ్ దిగిన విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీ కావలి వారు 11 ఓవర్స్ లొ 125ఎ2 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో విక్రమ సింహపూరి కళాశాల కావలి జట్టు విజయ దుందుభి మోగించింది. రేపు జరగబోయే ఫైనల్స్ లో జవహర్ భారతి కళాశాల జట్టు మరియు విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్ జట్టు తలపడతాయి.

విధుల పట్ల అంకితభావం తోనే ఉద్యోగికి సరైన గుర్తింపు

విశాలాంధ్ర - పొదలకూరు: ప్రతి ఉద్యోగి విధుల పట్ల అంకితభావంతో పనిచేసి మంచి సేవలు అందించి నప్పుడు సమాజంలో,ఉన్నతాధికారుల వద్ద గుర్తింపు లభిస్తుందని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమం,సాధికారత అధికారి కే శోభారాణి పేర్కొన్నారు. బుధవారం పొదలకూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి ఎం ప్రసాద్ రావు పదవి విరమణ సందరరేగా జరిగిన సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేసినప్పుడు ఒత్తిడికి గురికాకుండా విధులను సక్రమంగా నిర్వహించవచ్చునని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారి గా ప్రసాద్ రావు మంచి సేవలు అందించి పదవి విరమణ చేస్తున్న సందరరేగా ఆయన సేవలను కొనియాడుతూ పదవీ విరమణ తర్వాత ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమానికి హాజరైన నెల్లూరు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి హాజరతయ్య మాట్లాడుతూ ప్రసాద్ రావు స్నేహితుడిగా, సహ ఉద్యోగిగా వరి?స్తూ సాంఘిక సంక్షేమ శాఖకు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ విధుల పట్ల ఆయన అజాతశత్రువుగా అభివరి?ంచారు.పొదలకూరు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి సిహెచ్ సుధామణి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజం అని ఉద్యోగి విధి నిర్వహణలో మంచి సేవలు అందించినప్పుడే ఉద్యోగి జీవితంలో సంతృప్తి మిగులుతుందని పేర్కొన్నారు.పొదలకూరు ఏరియాలో ప్రసాదరావు విధుల పట్ల అంకితభావంతో పనిచేశారని తెలిపారు.అనంతరం డిప్యూటీ డైరెక్టర్ పదవి విరమణ పొందిన ప్రసాద్ రావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు పరిధిలోని వసతి గృహ సంక్షేమ అధికారులు,నాలుగవ తరగతి సిబ్బంది పాల్గొని ప్రసాదరావును సన్మానించారు.

ఏపీటీఎఫ్ 257 డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర - పొదలకూరు పొదలకూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం ఎంఈఓ రేణుక ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సంఘ ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఎం.ఈ.ఓ ముందస్తుగా ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కొత్త సంవత్సరంలో విద్యార్థులు మంచి విద్యాభివృద్ధి సాధించేలా, సృజాత్మక నైపుణ్యాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు.

జిల్లా అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సమగ్ర చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లా అభివృద్ధిని లక్ష్యంగా తీసుకుని వ్యవసాయం, రెవెన్యూ, పరిశ్రమలు, గృహ నిర్మాణం తదితర కీలక రంగాల్లో సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జేసి మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయ కుమార్ లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైమరీ సెక్టార్ విభాగంలో తాను కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు చాలా మార్పులు తీసుకుని వచ్చామని ముఖ్యంగా అగ్రికల్చరల్ విభాగంలో ఛాంపియన్ ఫార్మర్ అనే కాన్సెప్టును తీసుకురావడం జరిగింది అన్నారు.ఈవిషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లి రాష్ట్రస్థాయిలో అమలు చేసే విధంగా జరిగిందన్నారు. వ్యవసాయశాఖలో శాస్త్రవేత్తల సలహాలను సూచనలను రైతులు తీసుకునే విధంగా తన చర్యలు తీసుకోవడం జరిగిందనివాట్సాప్ నెంబర్లను కూడాఅందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. రైతులు ఏ పంటలు వేయాలి, ఏ రకమై పెస్టిసైట్స్ ,ఫర్టిలైజర్లు వాడాలి తదితర అంశాలలో నిపుణత కలిగిన శాస్త్రవేత్తలు సలహాలు అందిస్తారని తదనుగుణంగా రైతులు అధిక దిగుబడులతో పాటు ఆర్థిక లబ్ధి పొందవచ్చు అన్నారు. జిల్లాలో ధాన్య సేకరణ ప్రక్రియ 15 ఫిబ్రవరి-2026 నుంచి మార్చి 31 వరకు ఉంటుందని తదుపరి ఏప్రిల్ -1,2026 నుంచి మే -2026 వరకు ప్రభుత్వం నుండిఅనుమతితో ధాన్యసేకరణజరుగుతుందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక:ప్రజా సమస్యల పరిష్కార వేదికపై ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే రోజు అధిక శాతం రెవెన్యూ విభాగం, భూ సంబంధిత సమస్యలు వస్తూ ఉంటాయని రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారంలో నెల్లూరు జిల్లా ఏడో స్థానంలో ఉందన్నారు. పి జి ఆర్ ఎస్ లోవచ్చేఅర్జీలనుపరిష్కరింపదగినవి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కొన్ని కొన్ని సమస్యలుచాలాపురాతనమైన కూడా వస్తూ ఉంటాయని ఆయన ఈ సందరరేగా తెలియజేశారు.వచ్చే నెల నుండిగ్రామాలలోక్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు: జిల్లాలోని దగదర్తి వద్ద ఏర్పాటు చేయనున్న గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయనికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తి అయిందని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియలో గత కలెక్టర్ ఆనంద్ కృషి చాలా ఉందని తదుపరి తాను పదవీ బాధ్యతలు చేపట్టిన నుంచి దానిని ముందుకు తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు.ఈవిషయము క్యాబినెట్ లోకూడా చర్చించడం జరిగిందన్నారు. భూసేకరణ విషయంలో కొన్ని కోర్టు కేసులు ఉన్నప్పటికీ ప్రైవేట్ నుంచి సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి భూసేకరణ ప్రక్రియచేయడంజరిగిందన్నారు.అది ఒక గొప్ప విజయం అని తెలిపారు. ఇండోసోల్ పరిశ్రమ::ఇండో సెల్ పరిశ్రమ స్థాపన గురించి మాట్లాడుతూ పరిశ్రమ స్థాపనకు 1200 ఎకరాలు అందజేయడం జరిగిందని భూసేకరణ సమస్యలను పరిష్కరించడంజరిగిందన్నారు.బిపిసిఎల్ సంస్థఏర్పాటుకు 6000 ఎకరాలు సేకరించామని అందులో సేకరించిన 3000 ఎకరాలు నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా ఒంగోలు జిల్లా కందుకూరుకు చెందినవని మిగతా 3000 ఎకరాలు నెల్లూరులోని కావలి డివిజన్లో రెండు గ్రామాల్లో ఉన్నాయనిఆయన తెలిపారు. రానున్న రోజులలో భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి ఫిబ్రవరి మార్చినాటికి సంస్థకు అందజేయడం జరుగుతుందన్నారు.పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంజరుగుతుందన్నారు. అంతేకాకుండా రానున్న రోజులలో మరిన్ని ప్రాజెక్టులు వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పేదలకు సొంత ఇల్లు ఏర్పాటు:పేదల సొంత ఇల్లు ఏర్పాటుకు ఏర్పడిన పలు సమస్యలనుముఖ్యమంత్రి .నారా చంద్రబాబు నాయుడు దృష్టికి దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. ప్రజలకు ఇబ్బందిలేకుండా అవసరమైన చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. రానున్న 15/ 20రోజులలో సమస్యలను అధిగమించి రానున్న ఉగాది నాటికిఅందరికీఇల్లులుఅందేలాక ృషిచేయడం జరుగుతుందన్నారు. బికలెక్టర్ సిస్టంశాశ్వతమైనదని అందులో కలెక్టర్ పోస్టు తాత్కాలికమన్నారు. తాను వచ్చిన 100 రోజులలో జిల్లా అభివృద్ధికి కృషి చేయడం జరిగింది అన్నారు. ఇంకా రెండు సంవత్సరాల కాల పరిమితులు 600 రోజులు ఉన్నాయని, రానున్న రోజులలో జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అభివృద్ధికి పాత్రికేయులు తమ వంతు సలహాలను అందించాలని ఈ సందరరేగా ఆయన కోరారు. పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ మ్యుటేషన్, ఫైల్స్ క్లియరెన్స్, పరిష్కార వేదికలో వచ్చే సమస్యల పరిష్కారం, ఇథనాల్ పరిశ్రమల ఏర్పాటు తదితర అంశాలపై ప్రశ్నలు సంధించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తమదృష్టికి వచ్చిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని పాత్రికేయులు సూచించిన సలహాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందనితదనగుణంగా అవసరమైనచర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. జిల్లాలో అధికారులతో మంచి టీం ఉన్నదని అనుభవజ్ఞులైన అధికారులు ఉన్నారని ఆయన జిల్లా యంత్రాంగాన్ని కొనియాడారు.ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి. వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.. కార్యక్రమం అనంతరం నూతన సంవత్సం సందర్భంగా పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర డైరీ లు అందజేశారు.

ప్రజా ప్రయోజనాలకు భంగం కల్గకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించండి

-కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : ప్రస్తుత అవసరాలకు మాత్రమే కాకుండా,రానున్న 20 - 30 సంవత్సరాలలో జనాభా పెరుగుదల,పట్టణ విస్తరణను దృష్టిలో మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నుడా అధికారులకు సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసేందుకై స్థానిక కెవిఆర్ కళ్యాణ మండపంలో నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) మరియు బుచ్చి మున్సిపల్ అధికారులు నిర్వహించిన అభిప్రాయ సేకరణలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలకు భంగం కల్గకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు.బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని ప్రణాళి కాబద్ధంగా అభివృద్ధి చెందేలా మాస్టర్ ప్లాన్ వుండాలన్నారు. పెరుగుతున్న జనాభా పట్టణ విస్తరణను దృష్టిలో పెట్టుకొని భవిషత్ అవసరాలకు అనుగుణంగా ఉండేలా వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అధికారులకు సూచించారు. అన్ని వర్గాల వారిని సమన్వయం చేసుకొని మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని ఆమె అధికారులను కోరారు.తాగునీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, వ్యర్థాల నిర్వహణపై దీరేకాలిక దృష్టితో ప్రణాళిక ఉండాలన్నారు. భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కనెక్టివిటీ, బైపాస్ రోడ్లు, జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పట్టణంలో పార్కులు, గ్రీన్ బెల్ట్, ఓపెన్ స్పేస్‌లకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకుంటూనే అభివృద్ధి జరగాలని సూచించారు. పాఠశాలలు,ఆసుపత్రులు, మార్కెట్లు, బస్ స్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలకు, ఇతర ప్రజా సదుపాయాలకు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కమీషనర్ డి బాలకృష్ణ మున్సిపల్ వైస్ చైర్మెన్లు, కౌన్సిలర్లు మరియు నుడా అధికారులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-లింగసముద్రం: పౌరు హక్కుల దినోత్సవం చిన్నపవని గ్రామం లొ ఏర్పాటు చేయటం మైనది ఈ గ్రామ సమస్యలు గురించి చర్చించడం అయినది ఈ సమావేశంలో మండల తాహాసిల్దార్ హానుమయమ్మ మరియు సాంఘిక సంక్షేమ శాఖ వార్డును సిహెచ్ శ్రీనివాసులు మరియు రమణయ్య మరియు గ్రామ రెవెన్యూ అధికారి నాగరాజు ప్రజలు పాల్గొన్నారు,

పేదలకు సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-కావలి కావలి వెంగళరావు నగర్‌లో ఉన్న నలందా వరల్డ్ స్కూల్ విద్యార్థులు యాజమాన్యం టీచర్స్ కలిసి ప్రతి సంవత్సరం ఆఖరి రోజున పేదలకు ఎంతో కొంత సాయం చేయాలని అనే తలంపుతో సంయుక్త సేవా స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు సురేందర్ సభ్యులు ప్రసాదరావు అధ్యక్షతన నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ సందరరేగా నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్‌లు వహీం,ఫహీంలు మాట్లాడుతూ అనాథలను, అభాగ్యులను, పేదవారిని వారి కష్టాల్లో తమ వంతు సహాయం చేయాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం మేము అనేక రకాలుగా పేదవారికి సహాయం చేస్తున్నామని తెలిపారు మనం ఒకరికి సాయం చేయడం ద్వారా మేము ఉన్నతస్థాయి చేరామని మనం ఎల్లప్పుడూ తోటి వారి కష్టాల్లో సహాయ సహకారాలు అందించే విధంగా ఉండాలని అప్పుడు మనకు అన్ని విధాలుగా దేవుడు సహాయం చేస్తారని తెలియజేశారు .మనం పుట్టినప్పుడు ఏమి తీసుకురామని పోయేటప్పుడు ఏమి తీసుకుపోమని మనకు ఉన్నదానిలోనే పేదలకు సాయం చేయాలని సూచించారు. ఈ సందరరేగా ప్రతి సంవత్సరం పేదలకు తమ వంతు సాయం అందిస్తున్న నలందా విద్యాసంస్థల యాజమాన్యానికి సంయుక్త సేవా సంస్థ సురేంద్ర అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో నలంద వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ ఫరీదా, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

పర్యవేక్షణలోపమా.... పైసలకు దాసోహమా

తూతూ మంత్రంగా ఎరువులు దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-కందుకూరు : పైసలు ముడితే అంతా ఓకే నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులు తీరు పలు విమర్శలకు ముఖ్యంగా మండల వ్యవసాయ అధికారులుగా పనిచేస్తున్న పలువురు జీతం సరిపడక ఎలాగైనా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో వారికున్న మార్గాలను వెతుక్కుంటూ రైతులకు కనీసం ఎలాంటి సూచనలు సలహాలు అందించకపోగా ఎరువుల దుకాణాలను పరిశీలించకుండానే అన్నీ ఉన్న 1 ,2 శాంపిల్స్ తీసుకొని వాటిని మాత్రమే పరిశీలిస్తూ నిషేధపూరితమైన రసాయనాలను బహిరంగంగా విక్రయిస్తున్నప్పటికీ వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా వారికి షాప్ కు ఎంతో కొంత ముట్ట చెబితే వారు చేసేదంతా రైట్ అంటూ సర్టిఫికెట్లు ఇస్తున్న వైనం ఎంత జరుగుతున్న పై అధికారులకు తెలియదా అంటే వీరు వసూలు చేసిన దాంట్లో వారికి ఎంతో కొంత చెబుతున్నారు కాబట్టి వారు పట్టీ పట్టనట్ల వ్యవహరిస్తున్నారు ముఖ్యంగా వర్షాలు బాగా కురిసి పంటలు వేసుకోవడానికి రైతులంతా సిద్ధమవుతున్న సమయంలో ఎలాంటి నాసిరకమైనటువంటి క్రిమిసంహారకాలు విత్తనాలు వల్ల రైతులు నష్టం జరుగుతుందేమోనని పలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా మామూలు మత్తులో ఉండే అధికారులను గాడిలో పెట్టి తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు

సంస్కారహీనులుగా ప్రవర్తించవద్దు: అక్కంపేట వైసిపి

విశాలాంధ్ర :-మనుబోలు వైసిపి హయాంలో ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొంది ఏమీ తెలియనట్లు ప్రెస్ మీట్ నిర్వహించడం టిడిపి నాయకులకే సాధ్యమని గ్రామ నాయకుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మనుబోలు మండలంలోని అక్కంపేట గ్రామంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో గ్రామంలోని టిడిపి నాయకులు వైకాపా పథకాలతో లబ్ధి పొందారున్నారు. వాటి గురించి నేను మాట్లాడటం లేదని ఆయన చెప్పారు. ఓ నాయకుడు పొట్టేళ్ల కాలువలో వారం రోజులు జెసిబి పెట్టి 16 లక్షలు బిల్లు పెట్టుకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నీరు చెట్టు పనుల్లో ఎంత నగదు వెనక వేసుకున్నారో అందరికి తెలుసు అన్నారు. అనంతరం మాజీ విద్యా కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వడ్లపూడి గ్రామంలోని సర్వే నెంబర్లతో అక్కంపేటలో టిడిపి నాయకులు యూరియాను తీసుకుంది వాస్తవమా కాదా అన్నారు. సంస్కారం లేకుండా మాట్లాడటం తగదని ఆయన సూచించారు. వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రశాంతంగా ఉండే అక్కంపేట గ్రామంలో రెచ్చగొట్టే మాటలు వద్దని సూచించారు గ్రామంలో మీ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో ఎంతో అవినీతి చేశారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో దండు అమర్నాథ్ రెడ్డి పల్లం రెడ్డి శ్రీహరి రెడ్డి తాటిపర్తి సతీష్ రెడ్డి శ్రీనివాసులు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీని పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-లింగసముద్రం: మండలంలో ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం బుధవారం పండుగలా నిర్వహించారు. సచివాలయం సిబ్బంది తెల్లారేసరికి లబ్ధిదారులు ఇంటి దగ్గరకి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కట్ట శ్రీనువాసులు ముత్యాలపాడు పెద్దపవని సచివాలయం పరిధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులకు ఐవిఆర్ ఎస్ కాల్స్ పై అవగాహనా కల్పించారు. సచివాలయం పరిధిలో పెన్షన్ పంపిణీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కట్ట శ్రీనివాసులు నాయకులు కంకణాల సుబ్బులు నాయుడు..ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రమౌళి..మహిళా పోలీసు ఉన్నారు ఇందులో పాల్గొన్నారు

CHANGE OF NAME

I, PANCHETI CHANDRAMOHANAKUMAR (Old name), Resident of Police station Opp. Hospital road, Muthukur, SPSR Nellore Dt, AP - 524344. Here by declare that I have changed my name as **PANCHETI CHANDRA MOHAN KUMAR** (New name) S/o. PANCHETI BALAKRISHNAIAH.

నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నూతన సంవత్సరం కోవూరు నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ప్రతి ఇల్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి ఆకాంక్షించారు. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలకు, విపిఆర్ అభిమానులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 నూతన సంవత్సరం కోవూరు నియోజకవర్గంలో ప్రతి ఇంట సుఖ శాంతులు, సిరి సంపదలు నింపాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. "కోవూరు నియోజకవర్గ అభివ ృద్ధి" అనే పవిత్ర యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే ప్రశాంతి పిలుపునిచ్చారు. ?నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్ల సారథ్యంలోని కూటమి ప్రభుత్వ జన రంజక పాలనలో మరెన్ని సంక్షేమ పథకాలు అమలై ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవ్వాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరుకున్నారు.

గరుకుపాలెంలో మేలు జాతి దూడల ప్రదర్శన

విశాలాంధ్ర- వలేటివారి పాలెం. వలేటివారిపాలెం మండలంలోని గరుకుపాలెం (పోలినేనిచెరువు పంచాయతీ) గ్రామములో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన మేలు జాతి దూడల ప్రదర్శన కార్యక్రమం బైఫ్ సంస్థ ఐటీసీ వారి ఆర్థిక సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంను వలేటివారిపాలెం మండల సహాయ సంచాలకులు డాక్టర్ ఎంతోటి. చెన్నకేశవులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం నకు బైఫ్ సంస్థ రాష్ట్ర ప్రతినిధి ఓందేవ్ మరియు అడిషనల్ చీఫ్ ప్రోగ్రామ్ ఎక్సక్యూటివ్ కుమారప్ప హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైఫ్ సంస్థ ద్వారా వ్యవసాయంతోపాటు పశు సంవర్ధక శాఖలో కూడా బ్రీడ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ చేస్తున్నామని తద్వారా పశు సంపద పెంపొందించటం పాల ఉత్పత్తి పెరిగి రైతు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలియజేసారు.ఈ సందర్భంగాసహాయ సంచాలకులు డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు వివరించారు. జనవరి 17 నుండి ఉచితంగా నట్టల నివారణకు మందులు పంపిణీ కార్యక్రమం అన్నీ పశువులకు అందజేస్తామని అన్నారు. అదేవిధముగా లింగ నిర్ధారిత వీర్యాన్ని వాడటం వలన 90 శాతం ఆడ దూడలు పుడతాయని అన్నారు. ఒక ఇంజక్షన్ 150 రూపాయలు కావున పశుపోశకులు ఉపయోగించుకోవాలని వలేటివారిపాలెం సహాయ సంచాలకులు డా. ఎంతోటి. చెన్నకేశవులు తెలియజేసారు అనంతరం పోకూరు పశు వైద్యులు డా. సుదర్శి సుధాకర్ మాట్లాడుతూ దూడలకు జున్ను పాలు ప్రాముఖ్యత, దూడల సంరక్షణ పశువులు, గొర్రెలలో వచ్చే వ్యాధులు వాటి నివారణ గురించి తెలియజేసారు. . పశు పోషకులను ప్రోత్సహించటం కోసం 70 మంది రైతులకు 2లీటర్స్ క్యాన్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలోబైఫ్ సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి కుమార్, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ పి శ్రీనివాసులు బైఫ్ సంస్థ టెక్నీషియన్స్ శరత్ బాబు, మహేంద్ర బాబు,నాగయ్య, వెంకట నారాయణ, ఈశ్వరయ్య గరుకుపాలెం గ్రామ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, చిరిపి రెడ్డి వీర బ్రహ్మారెడ్డి, లెక్కల బ్రహ్మారెడ్డి పాడి రైతులు, సన్న జీవాల రైతులు పాల్గొన్నారు

అవ్వ తాతల చిరునవ్వుల స్వప్నం ఎన్టీఆర్ భరోసా పెన్షన్

.విశాలాంధ్ర- కలువాయి : వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు మండల కేంద్రం అయినా కలువాయి గ్రామంలోని 1,2,3 సచివాలయల పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ పంపిణీ చేసిన కలువాయి మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చల్లా రఘురామిరెడ్డి .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, యూనిట్ ఇన్చార్జిలు, యూనిట్ కో ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నపవని గ్రామంలో 4 విడత గ్రామ సభ

విశాలాంధ్ర-లింగసముద్రం: లింగసముద్రం మండలంలో వన్ విల్లేజీ 4 విజిట్ లొ భాగంగా ఈ రోజు చిన్నపవని గ్రామం లొ 4 విడత గ్రామ సభలో రెవిన్యూ సంబందించి ఎక్కువ గా పోకస్ పెట్టి పెండింగ్ ఏమి ఉన్నాయి ఎందుకు పరిస్కారం కావటం లేదు అని పరిశీలించి పరిస్కారం చేయాలని గ్రామ రెవిన్యూ అధికారిని గ్రామ సర్వేయర్ నీ ఆదేశించి నిర్దిస్టా సమయం రిపోర్ట్ లు కార్యాలయం లొ చేయాలనీ తెలియజేసినారు మొత్తం అర్జీలు 9 వచ్చాయి ముటేషన్ ఇతర పెండింగ్ సమస్యల అర్జీలు వచ్చాయి ఈ కార్యక్రమం లొ తహసీల్దార్ ఎమ్.హనుమయమ్మ , ఆర్ ఐ ఎమ్ . రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి నాగరాజు, సర్వేయర్ శివ నాయకులు మానోహర్ గ్రామస్తులు రైతులు, పాల్గొన్నారు

న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు:సిఐ

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పోలీస్ సర్కిల్ పరిధిలో ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సీఐ గంగాధర్ హెచ్చరించారు. ఆత్మకూరు ఎస్సై జిలానితో కలిసి తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.న్యూ ఇయర్ వేడుకల నిబంధనలు పై ఆయన మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలలో ఊరేగింపులు, రోడ్లపై అడ్డంగా కేకులు కట్ చేయడం నిషేధమని,పెద్ద ఎత్తున డీజేలు బాణా సంచాలు కాల్చినా, మందు పార్టీలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు అధిక శబ్దాలతో తిరిగితే అటువంటి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జూదాలను నిర్వహించినా అర్ధరాత్రి దాటి ఆకతాయిలు అల్లరి చిల్లరగా తిరిగిన, స్కూటర్లపై కేకలు వేస్తూ విధులలో తిరిగిన వారిపై చర్యలు చేపడతామని హెచ్చరించారు. నూతన సంవత్సరం సందర్భంగా కార్యక్రమాలకు, వేడుకలకు, ప్రార్థన మందిరాలకు వెళ్లేటప్పుడు ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.అలాగే ఈ ఏడాది తమ సర్కిల్ పరిధిలోని అన్ని స్టేషన్ల ఎస్సైలు వారి సిబ్బంది సహకారంతో జిల్లాలో ఆత్మకూరు సర్కిల్ మొదటి స్థానంలో నిలిచిందని అందుకు ప్రజలకు కూడా ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన అన్నారు. పండుగల సమయంలో ఇంటికి తాళం వేసి వేరే గ్రామాలకు వెళ్లేవారు వారి వివరాలను పోలీసులకు తెలపాలని విలువైన వస్తువులను ఇంటిలో ఉంచుకోవద్దని సూచించారు.

ఐపీఆర్ పరిశోధన ప్రతిపాదన రచన వర్క్‌షాప్

విశాలాంధ్ర-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల స్వయంప్రతిపత్తి లో ఐపీఆర్ పరిశోధన ప్రతిపాదన రచనపై ఒక రోజు వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. పరిశోధన, నవోత్తేజానికి దిశానిర్దేశం చేసే ఈ కార్యక్రమానికి వనరుల వ్యక్తిగా డా. సి. మధన్ కుమార్ రెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ విభాగాధిపతి కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం అన్నమాచార్య విశ్వవిద్యాలయం రాజంపేట పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మేధోసంపత్తి హక్కుల ప్రాధాన్యత, పరిశోధన ప్రతిపాదనను నాణ్యంగా రూపొందించే విధానం, నిధులతో కూడిన పరిశోధన అవకాశాలు, నవోత్తేజంపై స్పష్టమైన అవగాహన కల్పించారు. వాస్తవ అనుభవాలతో ఇచ్చిన మార్గదర్శనం అధ్యాపకులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో పరిశోధన అభివ ృద్ధి విభాగం, అలాగే ఐక్యుఏసీ విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ పరిశోధన సంస్క ృతిని బలోపేతం చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి వర్క్‌షాప్‌లు నిర్వహించడం ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు నిధులతో కూడిన పరిశోధనల దిశగా ముందుకు సాగేందుకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. సంస్థలోని ఆర్ అండ్ డి మరియు ఐక్యుఏసీ విభాగాల చురుకైన పాత్ర కళాశాల అకడమిక్ ప్రతిష్ఠను మరింత పెంచుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరిశోధన మరియు అభివ ృద్ధి విభాగం డైరెక్టర్ డా. కె. లక్ష్మణ రావు, ఐక్యుఏసీ సమన్వయకర్త డా. కె. సుబ్బా రెడ్డి, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పథకాలు అందిస్తున్నాం: ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర :-మనుబోలు: పార్టీలకతీతంగా పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన మనుబోలు బీసీ కాలనీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చేతుల మీదగా పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదలకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో పెన్షన్లను 4వేలు కి పెంచి అందజేస్తున్నారన్నారు. ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు మన రాష్ట్రంలో అందజేయడం కూటమి ప్రభుత్వానికి సాధ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివ ృద్ధి జరగలేదని ఉన్న అభివ ృద్ధిని కూడా అడ్డుకున్నారన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న పథకాల ను వివరించారు. మంచం పై ఉన్న పెన్షన్ దారుల ఇంటికి వెళ్లి 15వేలు పింఛన్ అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తాహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో జలజాక్షి, ఆర్ఐ అరుణ్ తేజ, పంచాయతి సెక్రటరీ గరుడయ్య ,వీఆర్వో నాగార్జున్ రెడ్డి, నాయకులు: కనుపూరు కాలువ కమిటీ చైర్మన్ మస్తాన్ నాయుడు, పచ్చిపాల రామిరెడ్డి, దండు చంద్రశేఖర్ రెడ్డి, చల్లగిరి ప్రసాద్, సాని వెంకటరమణయ్య , శివుడు రాజా గౌడ్, రాయపాటి కిరణ్, వెడిచెర్ల వెంకటరమణారెడ్డి, వెందోటి భాస్కర్ రెడ్డి, కల్కికి వేణుగోపాల్ రెడ్డి, మురళి నాయుడు, కిష్టమ నాయుడు, దశయ్య, సుధాకర్ రెడ్డి, అమిర్ భాష ,వేణుగోపాల్ రెడ్డి, ఏలూరు కోదండరామిరెడ్డి, జనసేన నాయకులు, మహేష్ ,జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.బుచ్చిరెడ్డి పాళెం మండలం పెనుబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోరిక మేరకు వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా 2 క్రికెట్ కిట్లు, 2 వాలీబాల్ మరియు 3 షటిల్ బ్యాడ్మింటన్ సెట్లను నెల్లూరు నగరం మాగుంట లేఫట్ లోని ఆమె నివాసంలో విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుందని వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ స్థాయికి ఎదగగలరని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాల అభివ ృద్ధికి, విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆమె తెలిపారు.స్పోర్ట్స్ కిట్లు అందుకున్న విద్యార్థిని,విద్యార్థులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెనుబల్లి జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ అనంతక ృష?, పి ఈ డి కంచర్ల శ్రీనివాసులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి,రాష్ట్ర చేనేత సంఘం నాయకులు కె వి శేషయ్య స్థానిక టిడిపి నాయకులు మహేంద్ర మరియు కోసూరు గోపి, గుమ్మ గోపాలయ్య పాల్గొన్నారు.

రైల్వే కోడూరు తిరుపతి జిల్లాలో విలీనం

- ప్రజలకు వేగవంతమైన పరిపాలన లక్ష్యం - ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా పేరు మార్పుకు ఉత్తర్వులు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: జిల్లాల పునర్విభజనలో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ బుధవారం రైల్వే కోడూరు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్‌తో కలిసి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం పరిపాలన మరింత వేగవంతంగా, ప్రజలకు సులభంగా సేవలు అందించేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తో కలిసి రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ., ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ సూచనలతో రైల్వే కోడూరును అన్నమయ్య జిల్లా నుంచి తిరుపతి జిల్లాలో కలపడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సుల ప్రకారమే ఈ నిర?యం తీసుకున్నారని తెలిపారు. ఈ మార్పుతో రైల్వే కోడూరు ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అంశాలను జిల్లా కలెక్టర్‌తో చర్చించామని, రైల్వే కోడూరును అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ., జిల్లాల పునర్విభజన ప్రక్రియ పూర్తయ్యి రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలు పూర్తిగా తిరుపతి జిల్లాలోకి వచ్చాయని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం గెజెట్ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. నియోజకవర్గంలోని సుమారు 76 సచివాలయాలు సహా అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో జిల్లా పేరును తిరుపతిగా మార్చాలని ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. పరిపాలనకు సంబంధించిన రికార్డులను సంబంధిత తిరుపతి జిల్లా అధికారులకు అప్పగించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. నియోజకవర్గంలో ఉన్న వ్యవసాయ, భూసంబంధిత, అటవీ, రహదారి తదితర సమస్యలపై శాసన సభ్యులతో చర్చించామని, వాటిని దశలవారీగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రేణుగుంట%--%కడప జాతీయ రహదారికి అటవీ అనుమతులు లభించాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ లక్ష్యం ప్రజలకు దగ్గరగా, వేగంగా పరిపాలన అందించడమేనని పేర్కొన్నారు. ఈ-ఆఫీస్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి పెండింగ్ ఫైళ్లను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జిల్లాల మార్పుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్‌డీఓ రామ్మోహన్, రైల్వే కోడూరు మండల అధికారులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో... వైభవంగా ద్వాదశి వేడుకలు..!

వైకుంఠ ద్వార దర్శనంకు భారీగా క్యూకట్టిన భక్తుల-అందరికీ దర్శనం చేయించిన చెవిరెడ్డి మోహిత్రెడ్డి -ఆలయం లోపల అర్చన, హారతి కొనసాగింపు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :వైకుంఠ ఏకాదశి పర్వదినాన తుమ్మలగుంట ఆలయం భక్తులతో కిటకిటలాడగా ద్వాదశి రోజున కూడా ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు భక్తులు తాకిడి తగ్గలేదు. ఆలయం వెలుపల క్యూలైన్లలో భక్తులు నిలబడగా వీలైనంత త్వరగా దర్శనం కల్పించాలని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి సిబ్బందికి సూచించారు. ఆయనే దగ్గరుండి ఆలయంలోపల భక్తులు అందరికీ దర్శనం చేయించారు. భక్తులకు అర్చన, హారాతులతో పాటు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. వైకుంఠ ద్వారంలో భక్తులు ఆలస్యం చేయడం వల్ల క్యూలైన్లు ముందుకు కదలకపోవడంతో వేగంగా నడవాలని భక్తులకు వాలంటీర్ల ద్వారా సూచనలు చేయించారు. ఆలయంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి ద్వాదశి పూజలను నిర్వహించారు. ఏకాదశి మరుసటి రోజున స్వామి వారికి నివేదించే దైనందిన పూజా కార్యక్రమాలను యదావిధిగా పూర్తి చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు అభిషేకం నిర్వహించి భక్తులకు కనువిందు కలిగించారు. అలాగే చక్రతాళ్వార్కు అభిషేకం చేసి భక్తులకు ఆ నీటిని తీర్థంగా పంపిణీ చేశారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన వైకుంఠ ద్వారంలో పలువురు ప్రముఖులు ప్రవేశించారు. చిత్తూరు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త విజయానందరెడ్డి కుటుంబ సమేతంగా తన అనుచరులతో కలసి స్వామిని దర్శించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి వారికి సాదర స్వాగతం పలికి దర్శనం చేయించారు. అలాగే వైకుంఠ ద్వార ప్రవేశం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే పలువురు రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సైతం ఆలయంలో స్వామిని దర్శించి వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం ముగిసిన తరువాత ద్వాదశి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవర్లను పుష్కరిణి వద్దకు తీసుకువెళ్లి చక్రతాళ్వార్లతో కలపి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజన సేవను నిర్వహించారు. వేద మంత్రాలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్యన తిరుమంజనం సేవను కన్నుల పండువుగా నిర్వహించారు. ఆ తరువాత పుష్కరిణి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుంగధభరిత నీటిలో చక్రతాళ్వార్ను ముంచి పవిత్రస్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్రెడ్డిలు పాల్గొన్నారు.నూతన ఆంగ్ల సంవత్సరంను పురస్కరించుకుని గురువారం వైకుంఠ ద్వారంను తెరచి వుంచుతున్నట్టు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి తెలిపారు. భక్తులు స్వామిని దర్శించి వైకుంఠ ద్వార ప్రవేశం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

పట్టాదారులకు పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలి

జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య ఆదేశాలు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: పట్టాదారు పాస్‌పుస్తకాలను ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా పట్టాదారులకు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ నారాపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి డీఆర్‌ఓ నరసింహులతో కలిసి జిల్లాలోని ఆర్డీఓలు, తహశీల్దార్లు, వీఆర్‌ఓలు, మండల సర్వేయర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో జనవరి 2 నుంచి బీహెచ్‌పీ పట్టాదారు పాస్‌బుక్‌లను జారీ చేయాలని సూచించారు. పాస్‌బుక్‌లను సరైన రసీదు తీసుకుని నేరుగా పట్టాదారులకే అందజేయాలని తెలిపారు. అలాగే మ్యుటేషన్‌లు, పెండింగ్‌లో ఉన్న భూసేవలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు.

కల్యాణ వెంకన్న ఆలయంలో చక్రస్నానం

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం ద్వాదశి రోజున స్వామి వారి (సుదర్శన చక్రం) చక్రత్తాళ్వార్లకు ఆలయ అర్చకులు చక్రస్నానం ఆగమోక్తంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ద్వాదశి రోజున ఉదయం పుష్కరిణి వద్ద సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, గంధంతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. చక్రస్నానం (అవభ ృథం) లో శ్రీవారి సుదర్శన చక్రంకు (చక్రత్తాళ్వార్కు) పుష్కరిణిలో స్నానం నిర్వహించే స్నపన తిరుమంజనం నిర్వహించారు. అర్చకులు సుదర్శన చక్రాన్ని పవిత్ర పుష్కరిణీ జలాల్లో ముంచి స్నానం చేయించారు. ఆ దివ్యాయుధ స్పర్శ వలన పుష్కరిణి జలానికి మరింత పవిత్రత లభిస్తుంది. అట్టి పుష్కరిణీలో భక్తజనం స్నానమాచరించడం వలన బ్రహ్మోత్సవ యజ్ఞఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. అదేవిధంగా సాయంత్రం రోహిణీ నక్షత్రంను పురస్కరించుకుని స్వామి వారు రుక్మిణీ సత్యభామ సమేత శ్రీక ృష?డు విశేష అలంక ృతులై తిరుచ్చి వాహనంపై తిరుమాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఎతఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాద్, సూపరింటెండెంట్ వల్లంశెట్టి రమేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ డి. మునికుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథి, బాలాజీ రంగకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో భద్రతా చర్యలు:ఎస్సై

విశాలాంధ్ర -నెల్లూరు : కలువాయి మండలంలో డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై కోటయ్య ఈ ఆంక్షలను ప్రకటించారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో డీజేలు, మైకులు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని ఆయన స్పష్టం చేశారు. అలాగే రోడ్లపై కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించరాదని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా గుంపులు గుంపులుగా తిరగకూడదని హెచ్చరించారు.ప్రత్యేకంగా రాత్రి సమయంలో అధిక శబ్దంతో వాహనాల్లో తిరగడం, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే , బాణసంచా పేల్చడం, కార్యక్రమాలు చేపట్టడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఈ ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కోటయ్య హెచ్చరించారు. ప్రజలంతా పోలీసులకు సహకరించి నూతన సంవత్సరాన్ని శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే 1 గంట తరువాత రోడ్లపై తిరగరాదు అని తెలిపారు, అలా తిరిగినవారిపై తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పెన్షన్ పంపిణీ పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలో ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం బుధవారం పండుగలా నిర్వహించారు. సచివాలయం సిబ్బంది తెల్లారేసరికి లబ్ధిదారులు ఇంటి దగ్గరకి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వై. శంకరరావు, డిప్యూటీ ఎంపీడీఓ (జిఎస్ డబ్యూ ఎస్)బి.రాంబాబు బడేవారిపాలెం, నూకవరం, పోకూరు, పోలినేనిపాలెం సచివాలయం పరిధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులకు ఐవిఆర్ ఎస్ కాల్స్ పై అవగాహనా కల్పించారు. శాఖవరం సచివాలయం పరిధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపీడీఓ (పంచాయతీస్)పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వై. శంకరరావు, డిప్యూటీ ఎంపీడీఓ (జిఎస్ డబ్యూ ఎస్)బి. రాంబాబు, డిప్యూటీ ఎంపీడీఓ (పంచాయతీస్)నారాయణ రావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కట్టా.

విశాలాంధ్ర- వలేటివారి పాలెం. వలేటివారిపాలెం మండలప్రజలకు, ప్రజాప్రతి నిధులకు, అధికారులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు,మండలప్రజలందరికీ జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు కట్టా హనుమంతురావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 వ సంవత్సరం లో ఎన్నో ఆశలు, ఆశయాలతో మండలంలోని ప్రజల కలలన్నిటిని సాకారం చేయాలని, జిల్లా లోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆనందం, విజయం, శాంతి మరియు కొత్త అవకాశాలతో నిండి ఉండాలని, మీ లక్ష్యాలన్నీ నెరవేరాలని, కొత్త ఏడాదిలో అద్భుతమైన జ్ఞాపకాలుస ృష్టించుకోవాలని, 2026 సంవత్సరం విజయం వైపు కొత్త అడుగు వెయ్యాలని మనసూర్తిగా కోరుకుంటూ.. ఈ నూతన సంవత్సరంమైన 2026మీకు ఆరోగ్యం, ఆనందం, సంపద, శాంతి తీసుకొని రావాలని మనసూర్తిగా ఆ దేవునిని ప్రార్థిస్తున్నానని జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు కట్టా హనుమంతురావు ఆకాక్షించారు.

ఘనంగా ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు పట్టణంలోని రామ మందిరం వీధిలో ఉన్న విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జి కామాక్షి మాట్లాడుతూకొత్త సంవత్సరం తమ విద్యార్థులు చదువుల్లో ముందంజలో ఉండాలని కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.విద్యార్థులు కొత్త సంవత్సరం ఒక లెర్నింగ్ అండ్ రీడింగ్ ఎడ్యుకేషన్ క్యాలెండర్ ను రూపొందించుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి సమాజం పట్ల సేవా భావంతో ఉండాలని కోరారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లల భవిష్యత్తు ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తారని, వాటికి అనుగుణంగా విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థులదేనని పేర్కొన్నారు. మన విద్యాసంస్థ ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యున్నత స్థాయిలో వందకు వందశాతం ఫలితాలను సాధిస్తూ పొదలకూరులో నమ్మకమైన విద్యాసంస్థగా తల్లిదండ్రుల అభిమానాన్ని పొందగలిగామన్నారు.ఈ సందర్భంగా ప్రతి క్లాసులో తెచ్చినటువంటి కేకులను కట్ చేసి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ విద్యార్థులు ఉపాధ్యాయులతో ప్రేమగా ఆప్యాయతగా కొత్త సంవ త్సరం మన అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆకాంక్షించారు.

పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జనసేన నేతలు

విశాలాంధ్ర-పుత్తూరు: నగరి నియోజకవర్గం పరిధిలోని పుత్తూరు మండలం, పుత్తూరు పట్టణం 16వ వార్డులో బుధవారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పుత్తూరు టౌన్ అధ్యక్షులు జగదీశ్వర్ రాజు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కటికం నాగార్జున, జనసేన పుత్తూరు టౌన్ జనరల్ సెక్రటరీ చైతన్య సాగర్, జనసేన పుత్తూరు టౌన్ సెక్రటరీ మోనిష్ రాయల్ పాల్గొన్నారు.

రేపటి నుండి పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల : జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలో రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో రేపటినుండి (2వ తేదీ) రైతుల పొలాలకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ శోభన్‌బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం రెవెన్యూ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండవ తేదీ ఉదయం 10 నుండి 1:00 గంట వరకు పెద్దన పాడు గ్రామ సచివాలయం, రెండు నుండి నాలుగు వరకు కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. అలాగే 3 నఉదయం చిలమకూరు గ్రామ సచివాలయం 1 లో సాయంత్రం టి సుంకేసుల శివాలయంలో 5 న రెండు నుండి నాలుగు వరకు నిడి జువ్వి సచివాలయం, 6 న కలమల్ల సచివాలయం, సాయంత్రం వలస పల్లె సచివాలయం, 7న చిన్న దండ్లూరు సచివాలయం, సాయంత్రం గోపులాపురం అక్కడి గోపాల స్వామి దేవస్థానం, 8 న ఉదయం ఇల్లూరు సచివాలయం, సాయంత్రం మాలేపాడు అక్కడి ప్రాథమిక చికిత్స కేంద్రం, 9 న ఉదయం హనుమన గుత్తి అక్కడి ఆర్‌బికే కేంద్రం, సాయంత్రం కేజీవి పల్లి అక్కడి మండల ప్రాథమిక పాఠశాలలో రైతులకు తమ పొలాలకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తహసిల్దారు తెలియజేశారు.

కడప జిల్లా కలెక్టర్‌ను సత్కరించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలో విలీనంపై రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను ఘనంగా శాలువలతో సత్కరించి గజమాలు వేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటంలో బుధవారం టిడిపి మాజీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను తమ కార్యాలయంలో ఘనంగా సత్కరించామని ప్రజల మనోభావాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించడంలో జిల్లా కలెక్టర్ సేవలు అద్భుతం అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి రెండు మండలాల ప్రజలు చేసిన దీక్షలు పోరాటాలు ప్రత్యక్షంగా రిలే నిరాహార దీక్షలో మనకు సంపూర్ణ మద్దతు తెలిపి మన రెండు మండలాల సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేశాడని జ్యోతి, ఖాదర్ బంగ్లా, పెన్నా నది వంతెన పై నిర్మాణం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మండల ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, మాజీ మార్కెట్ చైర్మన్, సయ్యద్, జవహర్ భాష నిత్య పూజ కోన చైర్మన్ టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి రాజేంద్రప్రసాద్ సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఖాజా పీర్, సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి జి సిద్దయ్య,తదితర మండల టిడిపి నేతలు పాల్గొన్నారు.

గోకులం షెడ్డు ప్రారంభించిన పిడి

విశాలాంధ్ర-సిద్ధవటం : ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన గోకులం షెడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని రైతులకు ఉపాధి హామీ పీడీ ఆదిశేషా రెడ్డి తెలిపారు మండలంలోని జ్యోతి గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద 2 లక్షల రూ. వ్యవధితో రైతు రామ్మూర్తి రెడ్డి నిర్మాణ పనులు చేపట్టిన గోకులం షెడ్డును బుధవారం ఉపాధి హామీ పీడీ ఆదిశేషారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 గోకులం షెడ్లు సిద్ధవటం మండలానికి మంజూరయ్యాయిని 17 మంది రైతులు నిర్మాణ పనులు చేపడుతున్నారని మంజూరైన 17 రోజుల లోపల రైతు రామ్మూర్తి రెడ్డి నిర్మాణ పనులు పూర్తి చేయడంతో రైతు ను అభినందించారు జనవరి నెల లోపల అన్ని గోకుల షెడ్లు నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే మంజూరైన గోకులాలు రద్దు చేస్తామని తెలిపారు. టిడిపి మండల మాజీ అధ్యక్షులు జ్యోతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రభుత్వం నడుస్తుందని రైతులకు గోకులాలు ఎంతగానో ఉపయోగపడతాయని రైతు రామ్మూర్తి రెడ్డి గోకులం షెడ్డు మంజూరైన కొద్దిరోజుల్లోనే పూర్తి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి జుబేదా, ఏపీడి, ఆజాద్ భాష, ఏపీవో నరసింహులు, ఉపాధి హామీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

చీకటి నుండి వెలుగులోకి కొండపేట బ్రిడ్జి: స్పందించిన సర్పంచులు

విశాలాంధ్ర-చెన్నూరు : ఎన్నో సంవత్సరాలుగా కొండపేట చెన్నూరు మధ్య ఉన్న బ్రిడ్జి పైన చీకటి కొమ్ముకొని ఉందని ప్రజలు ఎన్నో ఏళ్లుగా మొరపెట్టుకున్న ఏదో నామమాత్రంగా లైట్లు వేసిన అవి ఉండకపోవడంతో ఇప్పుడు కొండపేట సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్, చెన్నూరు సర్పంచ్ కళ్యాణ్ లు ఇద్దరు కలిసి బ్రిడ్జిపై వెలుగులు నింపేందుకు లైట్లను వేస్తున్నారు. మొత్తం 15 లైట్ల వరకు వేస్తున్నామని ఇంక చీకటి ఎప్పుడూ ఉండదని ఏ లైట్లు పోయిన వెంటనే మరమ్మతులు చేసేందుకు పంచాయతీ అధికారులు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఏది ఏమైనా కొండపేట బ్రిడ్జి కి వెలుగులు రావడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వేకువజామునే వాకింగ్కు పోయేవారికి, ఇటు రాత్రి సమయాలలో కొండ పేటకు వెళ్లేందుకు ప్రజలు ఎంత ఉపయోగకరంగా ఉంటుందని అక్కడ ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి ఇరు పంచాయతీలు ఒక ఒప్పందానికి వచ్చి వెలుగులు నింపడం హర్షించదగ్గ విషయమేనని కొండపేట ప్రజలు పెద్ద చెన్నూరు ప్రజలు చెప్పుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిరెడ్డి సుబ్బారెడ్డి, నీలం శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ అధికారులు అశ్వత్థామయ్యా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏఏఓ త్రినాథ్ సత్యంకి జిల్లా పోలీస్ శాఖ 'ఆత్మీయ వీడ్కోలు'

విశాలాంధ్ర - రాయచోటి : 1989లో చిత్తూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా మొదలైన శ్రీ జె.త్రినాథ్ సత్యం ప్రస్థానం, నేడు అన్నమయ్య జిల్లా ఏఏఓ (అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్) హోదాలో పదవీ విరమణ అత్యంత గౌరవప్రదంగా ముగిసింది. బుధవారం రాయచోటిలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వేదికైంది.జి ల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆధ్వర్యంలో జరిగిన ఈ వీడ్కోలు సభ కేవలం ఒక అధికారిక కార్యక్రమంలా కాకుండా, ఒక కుటుంబ వేడుకలా సాగింది. సత్యం సేవలను గుర్తుచేసుకున్న ఎస్పీ ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. సన్మానం అనంతరం సత్యం మాట్లాడుతూ తన ఎదుగుదలకు కుటుంబ క్షేమానికి పోలీస్ శాఖే వెన్నెముక. ఈ రోజు ఎస్పీ స్వయంగా నన్ను ఇంతలా గౌరవించడం తన జీవితంలో మర్చిపోలేని అదృష్టం" మా సిబ్బంది సహకారంతోనే నేను విజయం సాధించానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి పలువురు సీఐ లు, ఆర్.ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు లు, డి.పి.ఓ సిబ్బంది మరియు మహిళా పోలీసులు పాల్గొని సత్యంకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఒక నిబద్ధత గల అధికారికి దక్కిన ఈ గౌరవం, అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలోని ప్రతి ఉద్యోగికి గర్వకారణంగా నిలిచింది.

రాయచోటి జిల్లా కేంద్రం మార్పుపై..

శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

అన్నమయ్య జిల్లా విచ్ఛిన్నం చేయడం రాజకీయ కుట్రలపై భగ్గుమన్న ప్రజలు - ఉద్యమ జ్వాలలతో దద్దరిల్లిన రాయచోటి - ఉప్పెనలా తరలివచ్చిన జనం

విశాలాంధ్ర- రాయచోటి : రాయచోటి జిల్లా కేంద్రాన్ని రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాయచోటి ప్రాంత ప్రజలు ఉవ్వెత్తున ఎగసిపడ్డారు. జిల్లా కేంద్రాన్ని కాపాడుకోవాలన్న సంకల్పంతో వేలాదిగా ప్రజలు రోడ్లపైకి వచ్చి, రాయచోటిని ఉద్యమ కేంద్రముగా మార్చేశారు. ప్రజాగర్జనతో పట్టణం మారుమోగింది. జిల్లా కేంద్ర తొలగింపు నిర్ణయాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ర్యాలీ సంచలనం సృష్టించింది. రాయచోటి పట్టణం ఎస్.ఎన్. కాలనీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి చెక్‌పోస్ట్ శివాలయం, బంగ్లా వరకు సాగిన ఈ భారీ ర్యాలీలో జనసంద్రం వెల్లువెత్తింది.ఈ ఉద్యమానికి స్వచ్ఛందంగా ప్రజలు తరలిరావడం గమనార్హం. యువత, విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు, వైఎస్ఆర్ సీపీ శ్రేణులు భుజాలు కలిపి జిల్లా కేంద్ర రద్దు నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. రాయచోటి జిల్లా కేంద్రం మా హక్కు - దాన్ని లాక్కోనివ్వం" అంటూ నినాదాలతో పట్టణం దద్దరిల్లింది. ప్రభుత్వ నిర్ణయం ప్రజా ఆకాంక్షలకు విరుద్ధమని, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాథ రెడ్డి, ఎస్ ఈ సి సభ్యులు ఆవుల విష?వర్ధన్ రెడ్డి, అఖిల భారత పంచాయితీ పరిషత్ సెక్రటరీ చిదంబర్ రెడ్డి, పార్లమెంటరీ రాష్ట్ర కార్యదర్శులు గొర్ల ఉపేంద్రారెడ్డి, పోలు సుబారెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుధర్శన్ రెడ్డి, రామాపురం జెడ్ పి టి సి మాసన వెంకట రమణ,జిల్లా సాధన సమితి గౌరవాధ్యక్షుడు దా బయారెడ్డి, అధ్యక్షుడు నాగిరెడ్డి, సభ్యులు వి ఆర్ రెడ్డి, మండల కన్వీనర్లు మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి (గాలివీడు), గోవర్ధన్ రెడ్డి (చిన్నమండెం), నవాజ్ (మున్సిపాలిటీ), ఉదయ్ కుమార్ రెడ్డి (సంబేపల్లె), గడికోట జనార్ధన్ రెడ్డి (రామాపురం) , మాజీ ఎంపిపి లు అంపాబత్తిన రెడ్డెయ్య , మోటకట్ల బరుగు రెడ్డెన్న, రాయచోటి మున్సిపల్ వైస్ చైర్మన్ లు దశరథ రామిరెడ్డి, ఫయాజుర్ రెహమాన్, రాష్ట్ర కార్యదర్శి బసిరెడ్డి సిద్దారెడ్డి, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బేపారి మహమ్మద్ ఖాన్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, ట్రైకార్ మాజీ చైర్మన్ గుండా సురేంద్ర, సీనియర్ నాయకులు ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, ఎస్ సి సెల్ రాష్ట్ర కార్యదర్శి చుక్కా అంజనప్ప, జిల్లా విద్యార్థి సంఘ అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్, కౌన్సిలర్లు, ఎంపిటిసి లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్త లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆర్‌డిఓ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పీలేరు : పీలేరులో ఆర్‌డిఓ కార్యాలయన్ని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అట్టహాసంగా బుధవారం ప్రారంభించారు.ఎస్.జి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆర్‌డిఓ కార్యాలయంగా ప్రభుత్వం ఎంపికచేసింది. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి టీడీపీ నాయకులు, కూటమి నాయకులు రెవిన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు ఘనస్వాగతం పలికారు. ఆర్డీఓగా ఎ.శ్రీనివాస్ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అధికారం లేకముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా, పీలేరు కలికిరి పట్టణాల్లో జరిగిన బహిరంగ సభ, మినీ మహానాడులో చంద్రబాబు నాయుడు మదనపల్లి జిల్లా, పీలేరు రెవిన్యూ డివిజన్ చేస్తామని బహిరంగంగా ప్రకటించి మాట ఇవ్వడం, వాటిని నిలబెట్టుకోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. మదనపల్లెను అన్నమయ్య జిల్లాగా పేరు పెట్టడం హర్షించదగ్గ విషయమని, అన్నమయ్య ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని కలియుగ వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడని పేర్కొన్నారు. మేము ఏ ప్రాంత ప్రజలకు వ్యతిరేకం కాదని ప్రజల సౌకర్యార్థం కోసం కోరడం, ప్రజల సహకార పోరాటంతో ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమం భావితరాల భవిష్యత్తు కోసం సాధించుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పీలేరు తహసిల్దార్ శివకుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు బ్రహ్మరథం పట్టిన నియోజక వర్గాల ప్రజలు

విశాలాంధ్ర- పీలేరు : నూతన జిల్లా ఏర్పాటు ప్రభుత్వం ప్రకటించడంతో మదనపల్లి జిల్లా వాసుల అభిప్రాయం మేరకు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రాకతో మదనపల్లి మార్మోగింది. మదనపల్లి జిల్లా కోసం అహర్నిశలు పోరాటం సలిపి, అనుబంధ సంఘాల్ని ఏకం చేసి, తన వాణి, బాణిని ముక్తకంఠంతో తెలుగు ప్రజల హృదయాల్లో నే కాకుండా యావత్ తెలుగు రాష్ట్రాల్లో సంచలం సృష్టించి, ప్రజల్లోకి తీసుకువెళ్లి మదనపల్లి జిల్లా కోసం సాయ శక్తుల తమ వంతు కృషిచేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు మదనపల్లి పట్టణంలో అంగరంగ వైభవంగా చేపట్టిన ర్యాలీ, కార్యక్రమంలో ఘన స్వాగతం లభించింది. మదనపల్లి పట్టణంలోని మిషన్ కాంపౌండ్ నుండి బెంగళూరు బస్టాండ్ వరకు భారీగా జనవాసంతో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్, రాజంపేట పార్లమెంటు నియోజవర్గ ప్రధాన కార్యదర్శి పటాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ సందరరేగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనాలు, ప్రజలకు సుపరిపాలన అందించడం, కోసం ప్రజాభిప్రాయం, కోరిక మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ను ఒప్పించి, మెప్పించి తను నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే విధంగా తను చేసిన పోరాటానికి నేటికి న్యాయం జరిగిందని తన అభిప్రాయం వ్యక్తం చేసి ప్రజల హృదయాలను గెలిచామని అన్నారు. బ్రిటిష్ కాలం నాటి చరిత్ర తిరగరాసి, ప్రజా ప్రయోజనాలు, వారి అభివృద్ధి కోసం నల్లారి కుటుంబం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని ప్రజల ఆకాంక్ష మేరకు వారికి ఎప్పుడు నల్లారి కుటుంబ అండ దండలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పీలేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ఒకరోజు ముందుగానే పండగ వాతావరణంలా పంపిణీ చేయడం, లబ్ధిదారుల కళ్ళల్లో అంతులేని ఆనందం చూడటం, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడమే కూటమి పార్టీ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.అన్నమయ్య జిల్లా కలికిరి పట్టణం బీడీ కాలనీలో ఉదయం ఆరు గంటల నుండి సంబంధిత అధికారులు సచివాలయ సిబ్బంది తోపాటు "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. నేడు ఒకటవ తేదీన నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో ఒకరోజు ముందే లబ్ధిదారులకు కానుకగా పింఛను అందజేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం మన రాష్ట్రంలో అమలు చేయడం, వృద్ధులు, వితంతువులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. సాయంత్రం లోగా లబ్ధిదారులకు పింఛను పంపిణీ పూర్తిచేయాలని అందుబాటులో లేని లబ్ధిదారులకు రెండవ తేదీ పూర్తిగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు నల్లారి చంద్రకుమార్ రెడ్డి, కలికిరి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, కూటమి నాయకులు, అనుబంధ సంఘాలు, మహిళలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం: ఎంఏవో

విశాలాంధ్ర-కడప : పాత కడప నందు రైతులకు రైతు యాప్‌ను లింక్ ద్వారా ఇన్‌స్టాల్ చేసుకొని రైతు యొక్క ఆధార్ నెంబర్ తో నమోదు చేసుకోమని చెప్పడం జరిగింది. ఈవిధంగా రైతు యాప్‌ను రిజిస్టర్ చేసుకోవడం వలన యాప్‌లో రైతు యొక్క పంట నమోదు,పంట నష్టం వివరాలు,ప్రభుత్వ ప్రయోజ నములు, వ్యవసాయ నోటిఫికేషన్స్, చీడపీడల సమాచా రము ,మార్కెట్ పంట ధరలు,ముఖ్యమైన అధికారుల వివరాలు ఈ యాప్‌లో ఉండటం వలన రైతులు అందరూ ఈ రైతు యాప్‌ను ఆండ్రాయిడ్ మొబైల్ ద్వారా ఇన్స్టాల్ చేసుకోవలసిందిగా మండల వ్యవసాయ అధికారి ఎస్వీ.సురేష్ కుమార్ రెడ్డి తెలియపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సరిత, ఎంపిఇఓ కవిత, ఆత్మ ఎటిఎం రాధికా బాయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో కేక్‌ల ధరలు

విశాలాంధ్ర-సిద్ధవటం : భాకరాపేట పద్మా స్వీట్ బేకరీ నందు సరసమైన ధరలకే కేకులు లభిస్తాయని బేకరీ యజమాని సెల్వం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి భాకరాపేట బస్టాండ్ కూడలి నందు ప్రజలకు అందుబాటులో నచ్చిన ధరలకే నూతన సంవత్సర కేకులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చక్రవరం రవీంద్రనాథ్ పదవీ విరమణ

విశాలాంధ్ర -మైదుకూరు : విద్యారంగంలో అనేక సంవత్సరాలు పని చేసి ఎందరో విద్యార్థులను ప్రయోజ కులుగా తీర్చి దిద్ది ఆదర్శ ఉపాధ్యాయుడుగా, మార్గదర్శిగా, ఉపాధ్యాయ నాయకుడుగా, నైతిక విలువలు పెంపొందించిన మహనీయుడు చక్రవరం. రవీంద్రనాథ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చింతకుంట లో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ పదవీ విరమణ సందర్భంగా పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పీలేరు : ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం క్యాలెండర్ మరియు డైరీని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వారి క్యాంపు ఆఫీస్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి ప్రధానోపాధ్యాయులు దిశా నిర్దేశకులని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్నటువంటి అన్ని సౌకర్యాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తర్వాత రాష్ట్ర కౌన్సిలర్ తాటిపర్తి గంగాధర్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సక్రమంగా ప్రభుత్వ అందిస్తున్నటువంటి అన్ని సౌకర్యాలను కల్పించడంలోనూ మరియు చక్కని విద్యా బోధన జరగడంలోనూ తమ సహాయ సహకారాలు అందిస్తున్నామని అలాగే ప్రభుత్వంతో మాట్లాడి ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించడానికి తద్వారా జెల్, డీవైఈఓ, డీఈఓ, డైట్ ప్రిన్సిపల్స్ మొదలగు వాటికి ప్రమోషన్లు పొందడానికి మార్గము సుగమం కావడానికి ప్రయత్నిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఆర్థిక కార్యదర్శి వై.వి.రమణ పీలేరు డివిజన్ అధ్యక్షులు సురేంద్ర, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, రెడ్డప్పలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర -చిట్టమూరు: మండల పరిధిలోని కలుగుర్తి పాడు గ్రామానికి గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ సహకారంతో 5లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు ముని బాబు నాయుడు, చిన్నపనేని వెంకటేశ్వర్లు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు శాసనసభ్యులు పాసిం కుమార్, చిట్టమూరు మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు సహకారంతో కలుగుర్తిపాడు గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించాలనే ధ్యేయంతో గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సునీల్ కుమార్ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని చెప్పారు. వారి సహకారంతో కలుగుర్తిపాడు గ్రామాన్ని ఇంకా అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. నాణ్యమైన రోడ్డు సౌకర్యం కలగడం పట్ల గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

కమ్మగుట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి వారి వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం

పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

విశాలాంధ్ర -పూతలపట్టు: పూతల పట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలం లోని కమ్మ గుట్టపల్లి గ్రామంలో వెలసి యున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆల యము నందు మంగళవారం ఉదయం నుండి మూడు రోజులు వరకు ఉత్తర ద్వారా దర్శన ఏర్పాట్లు సౌభాగ్యం కల్పిం చడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమారతో విచ్చేసిన ఎమ్మెల్యేని దేవస్థానం కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఘనంగా ఆహ్వానించారు. అనంతరం కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే వైకుంఠ ద్వారం గుండా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ఆలయంలో జరుగుతున్న హోమాధి కార్యక్రమాల్లో పాల్గొని, కార్యక్రమానికి విచ్చేసిన పలమనేరు, చిత్తూరు శాసనసభ్యులు ఎన్. అమర్నాథరెడ్డి, గురజాల జగన్ మోహన్, చూడ చైర్మన్ కటారి హేమలత, టీయన్ టియుసిరాష్ట్ర కార్యదర్శి యువరాజుల నాయుడు మాజీ టిడిపి కన్వీనర్ చంద్రమౌళి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దొరబాబు చౌదరి, గంగారపుగోపి, ఇంహిమగిరి నాయుడు ఇంద్రసేనాయుడు, బాబురావు, ఎల్వీ లోకేష్ టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడుస్థానిక నాయకులు వసంత కుమార్ నాయుడు, మాజీ సర్పంచ్ కార్తీక్ చౌదరి, విద్యాసాగర్ నాయుడు, సోమశేఖర్ నాయుడు ,ఎల్ సుబ్రహ్మణ్యం నాయుడు, నాగేశ్వర్ నాయుడు, ఎల్ మున్స్వామినాయుడు టీచర్ బాలయ్య నాయుడు, తదితర గ్రామ సభ్యులు గ్రామ కమిటీ నెంబర్లు ఉభయదారులు పాల్గొన్నార.

టిడిపి సీనియర్ నాయకుడు రాజగోపాల్ నాయుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి టిడిపి సీనియర్ నాయకుడు రాజగోపాల్ నాయుడికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే సోదరుడు మండల ప్రధాన కార్యదర్శి వి రాజా సేవా భావంతో అందించి నట్లు తెలిపారు. మండలం లోని ఈటికపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రాజగోపాల్ నాయుడు ప్రమాదంలో గాయపడినట్లు తెలుసుకొని జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్న వెంటనే తన అన్న మండల ప్రధాన కార్యదర్శి వీఎం రాజా ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. థామస్ అన్న ఫోన్ ద్వారా వారిని ఉంచడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తంబయ్య మండల ఉపాధ్యక్షులు హేమంత్ రెడ్డి మాజీ మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్ మాజీ ఎంపీటీసీ మాదాసి మోహన్, తంగా వేలు, యువ నాయకుడు పొద్దుటూరు రాజా రఘుబాబు పరంధాం ప్రకాష్ దయానిధి ఏకాంబరం, శేషాద్రి టిడిపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో ప్రధాన కార్యదర్శి రాజన్

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వృద్ధులకు, ఒంటరి మహిళ లకు, వికలాంగులకు, డప్పు కళాకారులకు కొండంత భరోసా అందిస్తున్నాయని... వారి అభివృద్ధికి కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో స్థానిక డైనమిక్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాలు మేరకు కార్వేటి నగరం మండలం అన్నూర్ పంచాయతీ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందించిన మండల ప్రధాన కార్యదర్శి వడంగాడురాజన్, మండల ఉపాధ్యక్షులు హేమంత్ రెడ్డి, బూత్ కన్వీనర్ శేషాద్రి, యువ నాయకుడు పొద్దుటూరు రాజా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం గొప్పది

విశాలాంధ్ర-చిట్టమూరు: మండల కేంద్రంలోని ఈశ్వరవాక జడ్పీ హైస్కూల్లో ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ నేతృత్వంలో బుధవారం కంటి వైద్య శిబిరం జరిగింది.కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కంటి వైద్య శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు ఎం. కేదార్ కుమార్ ప్రారంభించారు. డాక్టర్ వంజివాక రమేష్, వారి సిబ్బంది పర్యవేక్షణలో ప్రజలకు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి ఉచితంగా కంప్యూటర్ పరీక్షలు నిర్వహించారు. నేత్ర సమస్యలు ఉన్న వారిని గుర్తించి కంటి శుక్లాలు ఉన్నవారికి ఆపరేషన్లు, కంటి అద్దాలు అవసరమైన వారికి అతి తక్కువ రేటుతో కంటి అద్దాలు, అందరికీ ఉచితంగా కంటి మందులు డ్రాప్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో.. 65 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, వృద్ధులకు, ఉపాధ్యాయులకు కంటి పరీక్షలు చేసి వారికి ఉన్న సమస్యలను తెలియజేశారు. కంటి శుక్లాల ఆపరేషన్లకు 10 మందిని ఎంపిక చేసి ఆపరేషన్ నిమిత్తం నెల్లూరుకు వారు కోరిన రోజున నెల్లూరు వాసన్ ఐ కేర్ సెంటర్లో కంటి శుక్లాల ఆపరేషన్ లు నిర్వహిస్తామని ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవి రావు ఫౌండేషన్ కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, బి.సంతోష్ కుమార్, ఎం.ధనుంజయ, ఏ.పద్మావతి, ఎన్.సూర్య స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబు దే

చెన్నూరు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గూడూరు: పెన్షన్లు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు దేనని చెన్నూరు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు యార మాపు హేమ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరు గ్రామ పరిధిలోని కొత్తపాలెం లో సామాజిక పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని పేర్కొన్నారు. త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సీఎం చంద్రబాబు ప్రజల మనలను పొందుతున్నారన్నారు.

గుడిమల్లం యూట్యూబ్ ఛానల్ ప్రారంభం

స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలోని పరశురామేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ బుధవారం దర్శించుకున్నారు. అనంతరం పరశురామేశ్వర స్వామి దేవస్థానం యూట్యూబ్ ఛానల్‌ను బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ., గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయం దేశంలోనే ప్రాచీన శివాలయాలలో ఒకటిగా ప్రసిద్ధి పొందిందని తెలిపారు. ఇక్కడ ఉన్న శివలింగం ప్రత్యేకత కలిగినదని, దేశ నలుమూలల నుంచి భక్తులు ఈ ఆలయాన్ని దర్శించేందుకు వస్తుంటారని అన్నారు. ఈ దేవాలయం ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నదని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఇందులో భాగంగా గుడిమల్లం ప్రాంతంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దేవస్థానానికి బోర్డును ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించిందని, వారి సూచనలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ క్రమంలోనే యూట్యూబ్ ఛానల్ ప్రారంభించడం జరిగిందన్నారు. తిరుపతికి వచ్చే భక్తులు గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఈవో రామచంద్రారెడ్డి, ఏర్పేడు తహసీల్దార్ భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రామికులు వంద రోజులు పని పూర్తి చేయాలి

ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణ హామీ పథకంలోఈ ఆర్థిక సంవత్సరం పని చేసిన ప్రతి కుటుంబం 100 రోజుల పని పూర్తి చేసి 30,700 రూపాయలు లబ్ధి పొందాలని డ్వామా పథక సంచాలకులు సి.వి. శ్రీనివాస ప్రసాద్. పేర్కొన్నారు. మండలంలోని వేదాల శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ లో జరుగుతున్న పెర్క్యులేషన్ పాండ్ పనులను పథక సంచాలకులు ఆకస్మికంగా పరిశీలించారు. ఆయన ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడుతూ 10 మంది శ్రామికులు ఒక గ్రూప్‌గా ఏర్పడి ముగ్గురు వ్యక్తులు శ్రామికులు గడ్డపార పని, ముగ్గురు శ్రామికులు పార తో బుట్ట గిన్నెలు కు మట్టి పోస్తూ, నలుగురు వ్యక్తులు శ్రామికులు బుట్ట గిన్నెలులో మట్టిని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 307 రూపాయలు రోజువారీ వేతనం పొందుతూ, వారానికి 1842 రూపాయలు, 100 రోజులు కి 30700 వేల రూపాయలు ఒక ఆర్థిక సంవత్సరం లో వేతనం లూ పొంది కుటుంబం ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలన్నారు. కమ్యూనిటీ ఆస్తులును సృష్టించడం వల్లన గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందడం వల్లన పట్టణాలకు దీటుగా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. ఉపాధి సిబ్బంది ఫారం ఫాండ్ లూ త్రవ్వకొనుటకు రైతులను అవగాహన కల్పించాలన్నారు. మండలంలో ప్రతీ పంచాయతీ లో కనీసము 25 ఫారం ఫాండ్ లూ త్రవ్వకొనుటకు ప్రాణా లకు సిద్ధం చేయాలని కోరారు. ఎన్.యం. యం.ఎస్ హాజరులో 100 శాతం పారదర్శకత పాటించాలి. ప్రతీ రోజూ గ్రామ స్థాయిలో పని చేస్తున్న శ్రామి కుల ఫొటోస్‌ని మండల స్థాయి అధికా రులు, జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి అధికా రులు వెరిఫికేషన్ చేసి తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ, సపోటా కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ జాముణ్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు, మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం కలిపించడం జరుగుతుం దన్నారు. రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవల సినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.సరిత, అధనపు కార్యక్రమా ధికారులు డి.చంద్రశేఖర్ రాజు, ఏ.దేవరి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ భాను శేఖర్‌రావ్ టెక్నికల్ అసిస్టెంట్ రవీంద్రుడు, మేట్ రాజేష్, ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

ఐరాల ఎస్ఐ జయశ్రీ

విశాలాంధ్ర-పూతలపట్టు: నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు బాధ్యతతో ప్రవర్తించి, ప్రజా శాంతి భద్రతకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ఐరాల ఎస్ ఐ జయశ్రీ సూచించారు. ప్రతి సంవత్సరం వేడుకల పేరుతో కొంతమంది గుంపులుగా చేరి గోల చేయడం, ఇతరులకు ఇబ్బందికరంగా ప్రవర్తించడం, రాత్రివేళల్లో అల్లరి చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గుర్తుచేశారు. ఇలాంటి చర్యలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. హై వే రోడ్లు, జంక్షన్లు, పార్కులు, పల్లెల్లో, ప్రజా ప్రదేశాలలో వేడుకలు నిర్వహించడం అనుమతించబడదని ఆమె తెలిపారు. హోటల్స్, ధాబాస్ లలో అనుమతి లేకుండా స్టేజ్లు ఏర్పాటు చేయడం, డీజేలు పెట్టడం, మైక్లతో అధిక శబ్దం చేయడం వంటి కార్యక్రమాలు చేయరాదని తెలియజేశారు. శాంతి భద్రతల కోసం అదనపు పోలీసు పహారా నిర్వహిస్తాయని, రాత్రి సమయంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తామని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతియుత వాతావరణాన్ని కాపాడటం అందరి బాధ్యతగా నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా, చట్టబద్ధంగా జరుపుకోవాలి ఐరాల ఎస్ఐ జయశ్రీ. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు బాధ్యతతో ప్రవర్తించి, ప్రజా శాంతి భద్రతకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ఐరాల ఎస్ఐ జయశ్రీ సూచించారు. ప్రతి సంవత్సరం వేడుకల పేరుతో కొంతమంది గుంపులుగా చేరి గోల చేయడం, ఇతరులకు ఇబ్బందికరంగా ప్రవర్తించడం, రాత్రివేళల్లో అల్లరి చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గుర్తుచేశారు. ఇలాంటి చర్యలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. హై వే రోడ్లు, జంక్షన్లు, పార్కులు, పల్లెల్లో, ప్రజా ప్రదేశాలలో వేడుకలు నిర్వహించడం అనుమతించబడదని ఆమె తెలిపారు. హోటల్స్, ధాబాస్ లలో అనుమతి లేకుండా స్టేజ్లు ఏర్పాటు చేయడం, డీజేలు పెట్టడం, మైక్లతో అధిక శబ్దం చేయడం వంటి కార్యక్రమాలు చేయరాదని ఆమె తెలియజేశారు.

హిందువులంతా ఐక్యమత్యంగా ఉండి
హిందూ సమాజాన్ని కాపాడుకుందాం

భువనేశ్వరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి

విశాలాంధ్ర -పూతలపట్టు: పూతలపట్టు నియోజవర్గం పూతలపట్టు మండలం లోజరిగిన హిందూ మతం సమ్మేళన కార్యక్రమంలో భాగంగా హిందువులం తా ఐక్యమత్యంగా ఉండి హిందూ సమాజాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని గన్నవరం భువనేశ్వరి పీఠం అధినేత హిందూ సమ్మేళన సృష్టికర్త శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి అన్నారు. మంగళవారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని ఐరాల. పూతలపట్టు. మండల కేంద్రాల్లో ఆర్ఎస్ఎస్. విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వామీజీ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సంఘం 1925లో ఏర్పడిందని వంద సంవత్సరాలుగా హిందూ ధర్మాన్ని గురించి గ్రామ మండల జిల్లా రాష్ట్ర దేశస్థాయిలో సభల నిర్వహిస్తూ హిందూ సమాజాన్ని కాపాడుతూ వస్తున్నదని తెలిపారు. దేశ విభజనలు జరిగితే హిందువులపై దాడులు జరుగుతాయని మత ఘర్షణలు జరుగుతాయని ఆనాడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పాడని ఆ మహాత్ముడి మాట వినకుండా స్వార్థ రాజకీయాల కోసం అప్పటి రాజకీయ పార్టీలు దేశాలు విభజన చేయడం వల్లే ప్రస్తుతం దేశ దేశాల్లో మత కలహాలు హిందువులపై దాడులు జరుగుతున్నాయని తెలిపాడు. ప్రస్తుత హిందూ సమాజం బాగుపడాలంటే గ్రామస్థాయి నుండి హిందువులంతా ఒకటవాలన్నారు. నేటి యువత ఒకరు ముద్దు ఇద్దరు హద్దు అనే నినాదాన్ని పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ వివాహం అనంతరం ముగ్గురు పిల్లల్ని కణాలని తెలిపాడు. ఏ దేశంలో ఏ మతస్తుడికి అన్యాయం జరిగిన అందరు ఒకటపతారని. మన హిందువుల పై దాడులు జరిగితే ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని తెలిపాడు. హిందూ సమాజాన్ని కాపాడడానికి నేటి యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చాడు. హిందూ సమ్మేళన సభను విజయవంతం చేసినందుకు నరసింహనాయుడుని స్వామీజీ ప్రసంతించాడు ఈ కార్యక్రమంలో హిందూమత నాయకులు రెడ్డప్ప. త్యాగరాజు, రవీంద్రన్. పూతలపట్టు నరసింహం నాయుడు,శంకర్ నాయుడు భాస్కర్ మండలం లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన సంవత్సరం వేడుకలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ నిర్వహించుకోండి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: పోలీసులు తెలియజేసే సూచనలు, నిబంధనలు పాటించి సహకరించండి బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడం, మద్యం తాగి వాహనాలు నడపడం నిషేధం నూతన సంవత్సర వేడుకల లో శృతి మించితే కఠిన చర్యలు వరదయ్య పాలెం ఎస్సై మల్లికార్జున్ హెచ్చరిక డ్రంకన్ డ్రైవ్ పై అంతటా స్పెషల్ డ్రైవ్అకతాయి/పోకిరి చేష్టలు ఇతరులను ఇబ్బంది పెట్టే ప్రవర్తనలకు తగిన చర్యలుంటాయి నూతన సం.లో అడుగుపెట్టే వేళ విన్యాసాల పేరుతో ప్రమాదాలు జరిగి తల్లిదండ్రులకు విషాదం మిగల్చవద్దని సూచన ఆంగ్ల నూతన సంవత్సరం- 2026 వేడుకలను నిర్వహించుకునే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదా లకు దూరంగా ఉండాలని ఎస్సై మల్లికార్జున్ యువతకు విజ్ఞప్తి చేశారుఅదేవిధంగా డిసెంబర్ ఈరోజుమండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. మద్యం మత్తులో అల్లర్లు, న్యూసెన్స్ చేసే మరియు ఏవైనా గొడవలు ఘర్షణలు ఈవ్ టీజ్ చేయడం లాంటి ఘటనలను నియంత్రించేందుకు నిఘా వేస్తామన్నారు. నూతన సంవత్సర వేడుకల కార్యక్రమాలు రాత్రి 12:00 గంటలోపు ముగించాలి రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించవద్దు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం. బహిరంగ ప్రదేశాల్లో లేదా ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయబడతాయి. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు. తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు.ఆంగ్ల నూతన సంవత్సరం 2026 వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్సై మల్లికార్జున్ విజ్ఞప్తి చేశారు.

ప్రశాంత వాతావరణంలో ముక్కోటి ఏకాదశి: చైర్మన్ కోటసతీష్ యాదవ్

విశాలాంధ్ర-చిల్లకూరు: ముక్కోటిఏకాదశి పండగ విజయ వంతంగా జరగడం పట్ల చైర్మన్ కోట సతీష్ యాదవ్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. తమ్మినపట్నం గ్రామంలో మంగళవారం వేకువజామున వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర వైకుంఠ ద్వారం ద్వారా, గరుడవాహనంపై వేంచేసిన శ్రీ కోదండరామస్వామి భక్తులకు కనువిందుగా దర్శన మిచ్చారు. భక్తులు అదికసంఖ్యలో స్వామి వారిని దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు భక్తులు అందరికీ తీర్థప్రసాదా లను పంపిణీ చేశారు. సాయంత్రం శ్రీ కోదండరామస్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. 7 గంటలకు శ్రీ కోదండరామస్వామి వారు గరుడవాహనంపై గ్రామ వీధుల లో మంగళవాయిద్యల నడుమ డప్పులతో, తోలుబొమ్మ లాటలు, కీలుగుర్రాలతో, కోలాటాల నడుమ విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయచైర్మన్ కోట సతీష్ యాదవ్ , ఆలయ కార్యనిర్వహణాధికారి క్రిష్ణ మరియు పాలకమండలి సభ్యులు అన్ని చర్యలను తీసుకున్నారు.

చెత్త రహిత పంచాయతీగా చిలమత్తూరులో స్వచ్ఛత పరిశుభ్రత

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: పరిసరాల పరిశుభ్రత-ప్రతి పౌరుని బాధ్యతతిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చిలమత్తూరు పంచాయతీలో స్వచ్ఛత పరిశుభ్రతలో భాగంగా బుధవారం చిలమత్తూరు (సర్పంచ్) ఎల్లా ప్రవీణ కిషోర్ యుపంచాయతీ సెక్రటరీ లోకేష్ఆధ్వర్యంలో చెత్త రహిత పంచాయతీగా తీర్చి దిదేందుకు చిలమత్తూరు పంచాయతీలోని వీధులలో ఉన్న పొడి తడి చేతను తొలగించేందుకు పంచాయతీ పారిశుధ్య కార్మికులచే ఈ కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా చిలమత్తూరు సర్పంచ్ ఎల్లా ప్రవీణ కిషోర్ మాట్లాడుతూస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఈ రోజు పరి శుభ్రత మన అందరి బాధ్యత, పరిశుభ్రతే మన ఆరోగ్య పురోగతి, అందరు ఆరోగ్యం గా ఉండాలన్న మంచి వాతావరణం కావాలన్న మన చుట్టూ పరిశుభ్రత పాటించాలి అన్నారు, ప్రతి ఒక్కరు మీ మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు, ఇందులో భాగంగానే చిలమత్తూరు పంచాయతి చెత్త రహిత పంచాయతీగా తీర్చి దిదేందుకు పారిశుధ్య కార్మికులచే పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి వీధులన్నీ శుభ్రపరిచమని పరిశుభ్రత ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు,

ముందస్తు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న తహసిల్దారు, ఎంపీడీవో

విశాలాంధ్ర-పిచ్చాటూరు: ముందస్తుగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకను తాసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం మరియు ఎంపీడీవో మహమ్మద్ రఫీ వారి ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం నందు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఒకరికొకరు అభినందనలు తెలుపుతూ వీఆర్వోలు తాసిల్దార్ మరియు ఎంపీడీవోలకు శాలువా కప్పి పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తరువాత నూతన సంవత్సర కేకును కట్ చేసి స్వీట్లు, పండ్లు స్టాఫ్ కి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్, వీఆర్వోలు, కంప్యూటర్ సిబ్బందులు, వీఆర్ఏలు పాల్గొన్నారు. అలాగే తాసిల్దార్ మరియు ఎంపీడీవో మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. అందరూ దేవదేవుని కృప వలన నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, దళిత నాయకుడు కేకే రజిని పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోనే డిఎం పురం పంచాయితీ కరవాట కండ్రిగ గ్రామం నుండి కీర్తిశేషులు మచ్చ నలినిదేవి, పుట్టినరోజు సందర్భంగా బుధవారం రాస్ వృద్ధాశ్రమం నందు ఆమె కుమారులు ఎం.అనిల్ కుమార్, ఎం.సునీల్ కృష్ణ, ఎం.వినోద్ యాదవ్, మేనల్లుడు ఎం.కిషోర్ యాదవ్, అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులు సూపర్వైజర్ ప్రకాష్ పాల్గొనడం జరిగినది.

ప్రతి కార్యకర్త పార్టీకి ప్రాణం

కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి

కార్యకర్తలకు అవార్డులతో సన్మానం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: తెలుగుదేశం పార్టీ అభ్యున్నత కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తించి తగిన గౌరవం ఇస్తుందని సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు బుధవారం తిరుపతి పట్టణంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల అవార్డులు ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో అవార్డులు పంపిణీ చేయగా బి.ఎన్. కండ్రిగ మండలానికి సంబంధించి సుమారు 12 మంది కి నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయం కోసం బలోపేతం చేసి కృషి చేసిన కార్యకర్తకు సముచితమైన స్థానం కల్పిస్తూ ప్రతిభ అవార్డులు అందజేయడం హర్షదాయకమన్నారు. అభ్యున్నత కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తించి తగిన గౌరవం ఇస్తుందన్నారు పార్టీకి బలం బలగం కార్యకర్తలని అన్నారు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. కార్యకర్తలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ పట్ల ఆకర్షితులయ్యే విధంగా కృషి చేయాలన్నారు. కార్యకర్తల పార్టీకి ప్రాణమని సాధారణ కార్యకర్తను కూడా గౌరవించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు బలంగా తీసుకెళ్లి ప్రతిపక్షాల కుట్రలను భగ్నం చేయాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ అవార్డు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, సింగిల్ విండో చైర్మన్ వేంపల్లి భాస్కర్ యాదవ్ ప్రత్యేకంగా గౌరవించారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.